

RNI.NO. APTEL/26/A2902

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక
"అతికొద్ది కాలంలోనే అత్యధిక ప్రజాదరణ పొందిన"
"గ్లోబల్ వార్త" జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
అన్నమయ్య జిల్లాలోని నియోజకవర్గాల్లో
రాయచోటి,
రాజంపేట, రైల్వేకోడూరు,
మదనపల్లి, పీలేరు,
తంబళ్ళపల్లి, పుంగనూరు
విలేకరులు కావలెను
వివరాలకు కింద ఉన్న ఫోన్ నెంబర్‌ను సంప్రదించండి.
ఫోన్ నెంబర్స్ - 7093627232, 9392480345, 08562-461571
MAIL ID : globalvarthaindia@gmail.com

సంపుటి 1 | సంచిక 54 | 25-10-2026 | ఆదివారం | పేజీలు -4 | వెల-రూ. 5

నాడు సక్రమమైనది..
నేడు అక్రమమెలా అయింది?



న్యూ ఢిల్లీ - గ్లోబల్ వార్త :

పత్యేక సమగ్ర సవరణపై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న ఆరోపణలు పూర్తి గా నిరాధారమైనవి, అర్థరహితమైనవి. విపక్ష పార్టీలు రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనే సత్తా లేక, ఎన్నికల్లో గెలవలేక ఓట్లను తొలగి స్తున్నారని ఆరోపిస్తూ ప్రజలను కావాలనే తప్పుదోవపట్టిస్తు న్నాయి. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ వంటి అత్యున్నత రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బ తీసేలా ప్రవర్తి స్తున్నాయి. ఈ సమగ్ర సవరణ ప్రక్రియను సుప్రీంకోర్టు ఇప్పటికే సమర్థిం చినా, దీనిపై రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ నేతలు నిరసనల పేరుతో వింత చేష్టలకు దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థలను అవమానిం చడమే. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంత ముఖ్యమో, ఆ ఎన్నికలకు ఆధారమైన ఓటర్ల జాబితా స్వచ్ఛంగా ఉండటం అంతకంటే ముఖ్యం. మరణించిన, నివాసం మారిన, రెండు చోట్ల ఓటు ఉన్న, నకిలీ ఓటర్లు జాబితాలో కొనసాగితే ప్రజాతీర్పే ప్రశ్నార్థక మవుతుంది. ఈ లోపాలను సరిదిద్దడానికే భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టింది. అయితే ఈ ప్రక్రియ ద్వారా నిజమైన ఓటర్ల ను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతృత్వం లోని ఇండీ కూటమి అబద్ధపు ప్రచా రానికి దిగింది. జాబితా నుంచి ఒక్క నిజమైన ఓటరు నైనా అక్రమంగా తొలగించినట్టు ఆ నేతలు ఇప్పటివరకు నిరూపించలేకపోయారు. ప్రధా ని నరేంద్రమోదీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించ డానికి ప్రతిపక్షాలు ఎన్నికల సంఘంపై చేసే దాడి ఇది. రాజ్యాంగంలోని 324వ అధికర ణం, ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని 21వ విభాగం ఎన్నికల సంఘానికి ప్రత్యేక సమగ్ర సవరణ అధికారాన్ని కల్పిస్తున్నాయి. ఇది ఎవరి హక్కులనూ కాలరాసే చర్య కాదు. ఓటర్ల జాబితాను నవీకరించే సాధారణ పరిపాలనా ప్రక్రియ మాత్రమే. ఎన్నికల సం ఘం సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకా లకు అనుగుణంగా ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తోంది. ముసాయిదా జాబితాను ప్రజల ముందుంచి, అభ్యంతరా లకు, సవరణలకు తగిన గడువు ఇచ్చిన తర్వాతే తుది జాబితాను ప్రకటిస్తోంది. పొర పాటున పేరు గల్లంతైన అర్హులెవరైనా తిరిగి నమోదు చేసుకునే అవకాశమూ ఉంది. ఈ ప్రక్రియ ఎంత విస్తృతంగా సాగిందో గణాం కాలే చెబుతున్నాయి. దేశంలోని 95 కోట్ల ఓటర్లలో 82 కోట్ల మంది గణనలో పాల్గొ న్నారు. పదకొండు లక్షల మందికి పైగా ప్రభు త్వ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయగా, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన 35 లక్షల మంది ప్రతినిధులు ప్రతి దశనూ పర్యవేక్షిం చారు. అన్ని పక్షాల ప్రతినిధులు కళ్లారా చూస్తుండగా రహస్యంగా ఓట్లను తొలగించ డం ఎలా సాధ్యం? ఈ తనిఖీలో 2.89 కోట్ల మంది మరణించిన వారి పేర్లు, 1.01 కోట్ల నకిలీ పేర్లు ఉన్నట్టు తేలింది. అభ్యంతరాల ఆధారంగా ఫారం-7 దరఖాస్తుల ద్వారా దేశ వ్యాప్తంగా కేవలం 29 లక్షల పేర్లను మాత్రమే చట్టబద్ధంగా తొలగించారు. మరోవైపు ఫారం-6 దరఖాస్తుల ద్వారా రెండు కోట్లకు పైగా కొత్త ఓటర్లు జాబితాలో చేరారు. అర్హులైన ప్రతి పౌరుడికీ ఓటర్ల జాబితాలో చోటు కల్పించడమే ఈ ప్రక్రియ ఉద్దేశమని ఇది స్పష్టం చేస్తోంది. స్వతంత్ర భారతంలో ఇప్పటివరకు ఎనిమిదిసార్లు ఈ ప్రక్రియ జరగ్గా, వాటిలో అత్యధికం కాంగ్రెస్ హయాంలోనే జరి గాయి. అప్పుడు సక్రమమైన ప్రక్రియ ఇప్పుడు అక్రమం ఎలా అవుతుంది? కేరళలో ఈ సవరణ పూర్తయిన తర్వాతే ఎన్నికలు జరిగాయి. అక్కడ కాంగ్రెస్ గెలిచినప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడెందుకు? శశిథరూర్, రమేశ్ చెన్నితల, సచిన్ పైలట్ వంటి కాంగ్రెస్ నేతలే నకిలీ ఓట్ల ఏరివేతకు ఈ ప్రక్రియ అవసరమని మద్దతు పలికారు. 42 మంది మాజీ న్యాయమూర్తులు ఎన్ని కల సంఘానికి మద్దతుగా బహిరంగ లేఖపై సంతకం చేస్తూ, ఆధారాలు లేని ఆరోపణలను తప్పుపట్టారు.

అమెరికాతో వాణిజ్యం చేయలేరు..

భారత్-పాక్ కాల్పుల విరమణపై ట్రంప్ మళ్లీ అవే వ్యాఖ్యలు



భారత్, పాకిస్థాన్ మధ్య 2025లో జరిగిన సైనిక ఘర్షణను తానే ఆపానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు. ఇరు దేశాలపై 250 శాతం సుంకాలు విధిస్తానని హెచ్చరించడంతోనే కాల్పులు ఆగిపోయాయని ఆయన పేర్కొన్నారు. అమెరికాతో వాణిజ్యం చేసే అవకాశాన్ని కోల్పోతారని ఇరు దేశాల నాయకులను హెచ్చరించినట్లు చెప్పారు. అయితే, భారత్ మాత్రం ఈ ఘర్షణలో మూడో దేశం మధ్యవర్తిత్వం వహించిందన్న వాదనను పదేపదే ఖండిస్తోంది. ఫ్లోరిడాలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ట్రంప్ భారత్-పాకిస్థాన్ ఘర్షణ గురించి మాట్లాడారు. ఇరు దేశాలు అణ్వాయుధాలు కలిగిన దేశాలని, వాటి మధ్య పోరు కొనసాగితే అమెరికాతో వాణిజ్య సంబంధాలను నిలిపివేస్తామని చెప్పినట్లు వివరించారు. 'మీరు పోరాడుతూనే ఉంటే అమెరికాతో వ్యాపారం చేయలేరు. మీపై 250 శాతం భారీ సుంకాలు విధిస్తా. అప్పుడు మీరు ఎలాంటి వ్యాపారమూ చేయలేరు' అని హెచ్చరించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. తన హెచ్చరికలతో ఇరు దేశాల నాయకులు ఆగ్రహానికి గురయ్యారని, చివరకు కాల్పులు ఆపేశారని ఆయన చెప్పుకొచ్చారు. ఈ విధంగా పలు యుద్ధాలను ఆపానని మరోసారి తనకు తానే ఘనత ఆపాదించుకున్నారు. భారత్-పాకిస్థాన్ సైనిక ఘర్షణలో 11 విమానాలు కూలిపోయాయని కూడా ట్రంప్ పేర్కొన్నారు . అయితే, ఏ దేశానికి చెందిన విమానాలు ఎన్ని కూలిపోయాయనే వివరాలను ఆయన వెల్లడించలేదు. కాగా, కాల్పుల విరమణలో అమెరికా పాత్రను భారత్ ఇప్పటివరకు నిర్ధారించలేదు. భారత్-పాక్ సైనిక ఘర్షణను నిలిపివేయాలని ఏ ప్రపంచ నాయకుడూ తనను కోరలేదని ప్రధాని మోదీ గతంలో స్పష్టం చేశారు. అయితే పాకిస్థాన్ మాత్రం అమెరికా వల్లే కాల్పుల విరమణ జరిగినట్టు పలు సందర్భాల్లో చెప్పింది.

టీడీపీ ఎమ్మెల్యేలా.. మజాకా!
జెడ్పీ చైర్మన్ సీటు రూ.50 కోట్లు!



నెల్లూరు గ్లోబల్ వార్త :

స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పార్టీ ఎమ్మెల్యేలకు నోట్ల కట్టలు కురిపిస్తున్నాయి. గత సార్వత్రిక ఎన్నికల్లో తాము ఎ మ్మెల్యే అభ్యర్థులుగా ఎంపిక కావడం కోసం పార?టకి రూ.50 కోట్ల నుంచి రూ.100 కోట్ల ఫండ్ సమరీ?పంచుకున్నారు. వాటిని రాబట్టుకునేందుకు పదవిని బట్టి.. రేటు నిర్ణయించి బహిరంగ వేలం వేసినట్లు జిల్లా రాజకీయాల్లో హాట్‌టాపిక్ చర్చ నడుస్తోంది. అధికారంలో ఉంది.. టీడీపీ కావడంతో.. ఎన్ని అడ్డదారులైన తొక్కి కచ్చితంగా పదవులు కట్టబెట్టుతుందనే ధీమా ఆయా పదవుల ఆశావహులు బలంగా కనిపిస్తోంది. అడ్డదారుల్లోనే టీడీపీ అధికారంలోకి వచ్చిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. కార్పొరేటర్ నుంచి ఎంపీపీ, జెడ్పీ చైర్మన్ పదవులకు రేట్లు పెట్టి ఓపెన్ ఆక్షన్ వేశారు. నెల్లూరు నగర పాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి ఒక్కొక్క కార్పొరేటర్ రూ.50 లక్షలు ముట్టజెప్పితేనే.. బీఫారం ఇచ్చినట్లు పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇటీవల జలదంకి ఎంపీపీ సీటుకు బహిరంగ వేలం పెడితే.. రూ.50 లక్షల నుంచి రూ.4 కోట్ల వరకు వేలం నడిచినట్లు ఆ పార్టీ వర్గాలే బాహాటంగా చెబుతున్నాయి.

రేటును బట్టి సీటు

జిల్లాలో పలు నియోజకవర్గాల్లో టీడీపీ ఎమ్మెల్యేలు తమ పార్టీ లీడర్ కంటే డబ్బు సంచుల మూటలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. వచ్చిన అవకాశాన్ని సదీ?వనియోగం చేసుకునేందుకు సీట్లను అంగడి సరుకులా మార్చేసుకున్నారు. సీటు డిమాండ్ బట్టి తూకం పెరిగే కొద్దీ అభ్యర్థులను మార్చేసుకుంటున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఉదయగిరి నియోజకవర్గం టీడీపీలో సీట్ల అమ్మకాల గోల రగడగా మారింది. అన్ రిజర్వుడ్ వచ్చిన సీట్లకు మరింత డిమాండ్ పెరగడంతో డబ్బు సంచుల మూటల తూకం బట్టి కేటాయింపులు చేశారంటూ ఆ పార్టీ నేతలే ఔరా.. అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. జలదంకి ఎంపీపీ సీటు బహిరంగా వేలం వ్యవహారం విని ఆశ్చర్యం నుంచి తేరుకోక ముందే.. ఉదయగిరి ఎంపీపీ సీటుకు ఓపెన్ ఆక్షన్ పెట్టి.. స్థానిక ఎమ్మెల్యే పాట రూ.50 లక్షలతో ప్రారంభించారంట. మరొకరు రూ.కోటిన్నర ఇస్తానంటూ ముందుకు రావడంతో అక్కడ అభ్యర్థిత్వం మారిపోయింది. వింజమూరు జెడ్పీటీసీ సీటు కూడా భలే హాట్‌గా మారింది. స్థానికంగా ఉన్న టీడీపీ సీనియర్ నేతకు గతంలో ఏఎంసీ సీటు ఆఫర్ ఇచ్చారు. అందుకుగాను కొంత నగదు బదిలీ జరిగిందని ప్రచారం ఉంది. కానీ అప్పట్లో ఏఎంసీ సీటు బీజేపీకి కేటాయించడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ సీటు ఆఫర్ చేశారని తెలిసింది. ప్రస్తుతం తరువాయి 2లో

ఇది నా ఇల్లు..
అంజలి పెళ్లికి మరో వేదిక చూసుకో

షర్మిలకు జగన్ లేఖ



గ్లోబల్ వార్త - అమరావతి : కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకూతురు అంజలి వివాహం నేపథ్యంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓ లేఖ రాశారు. ఈ లేఖలో పలు విషయాలను జగన్ ప్రస్తావించారు. అంజలి పెళ్లి గురించి తెలిసి తనకు చాలా సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. గత ఏడేళ్లుగా మన మధ్య ఎన్ని పరిణామాలు జరిగినా, అంజలి జీవితాంతం సంతోషంగా, ప్రేమానురాగాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని పేర్కొన్నారు. తన అభ్యంతరాలను పట్టించు కోకుండా బెంగళూరులోని తన నివాసంలోనే పెళ్లి నిర్వహించాలని షర్మిల భావిస్తు న్నట్లుగా తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇది తన ఇల్లు.. అంజలి పెళ్లికి మరో వేదిక చూసుకోవాలని సూచించారు.

భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతాయి..

'నేను నివసిస్తున్న ప్రాంగణంలో పెళ్లి నిర్వహించడం వల్ల తీవ్రమైన భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతాయి. ఈ విషయాన్ని ఇప్పటికే వివిధ వ్యక్తుల ద్వారా నీకు తెలిపాను. పెళ్లి వంటి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారు. క్యాటరింగ్, డెకరేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సిబ్బంది, ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, అతిథులు ఇలా ఎంతోమంది ప్రాంగణంలోకి వస్తారు. వీరిలో చాలామంది మనకు కనీసం పరిచయం కూడా లేని వ్యక్తులే. ఇంతమంది నివాస ప్రాంగ ణంలోకి రాకపోకలు సాగించడం వల్ల తీవ్రమైన భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతాయి. నివాస ప్రాంగణానికి, చుట్టుపక్కల ప్రాంతా లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు బయటకు వెళ్లడం భద్రతాపరమైన ఆందోళనలకు దారితీస్తుంది. ఈ నిర్ణయం తీసుకోవ డం నాకు అంత సులభం కాదు. అంజలిని నేను చిన్నప్పటి నుంచి దగ్గరుండి చూశాను. ఆమెకు అంతా మంచే జరగాలని కోరుకుంటు న్నాను. అయినప్పటికీ భద్రతకు, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన ముప్పులను ఏమాత్రం విస్మరించలేను. హర్ష లేదా వర్ష పెళ్లి అయినా కూడా నేను ఇదే నిర్ణయం తీసుకునేవాడిని. ప్రస్తుతం నేను ఇక్కడే నివ సిస్తున్నాను. ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం వల్ల అనవసరంగా అందరి దృష్టి ఈ నివాసంపై పడు తుంది. చివరకు ఇది నా ఇల్లు. ఇక్కడ నేను, నా కుటుంబం సురక్షితంగా ఉండేలా చూసుకోవా లను కుంటున్నాను. భద్రతకు, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన ఆందోళన లను ఇప్పటికే నీకు తెలిపా. నా అభ్యంతరాలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లడం నన్ను బాధించింది. ఈ విషయంలో నా పరిస్థితిని, అభిప్రాయాన్ని మరోసారి పరిగణనలోకి తీసుకుని వివాహం కోసం మరో వేదికను ఎంచుకోవాలని కోరుతున్నాను. రాజా పెళ్లికి చేసినట్లుగా కన్వెన్షన్ సెంటర్, డెస్టినేషన్ వెడ్డింగ్ వేదికలో గానీ పెళ్లి నిర్వహించు కోవచ్చు. అలాంటి వేదికలు ఇష్టం లేకపోతే హైదరాబాద్‌లోని నా లోటస్ పాండ్ ఆస్తిని పెళ్లికి ఉపయోగించుకోవడానికి కూడా అవకాశం ఇచ్చాను. లోటస్ పాండ్ ఆస్తిని ఉపయోగించుకోవడానికి ఇచ్చిన ప్రతి పాదన ఇప్పటికీ అలాగే ఉంది. అంజలి పెళ్లి ఆమె జీవితంలో ఒక ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భవిష్యత్తులో ఆ రోజును ఆమె ఎంతో ఆనందంగా గుర్తు చేసుకోవాలని ఆశిస్తున్నాను. అందుకోసం సహేతుకంగా నేను చేయగలిగిన ప్రతి ప్రయత్నం చేయాలను కుంటున్నాను. నువ్వు కూడా నా దృక్కో ణాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను' అని లేఖలో జగన్ పేర్కొన్నారు.



ఈ ఏడాది ఆగస్టు 26న నేపాల్‌లో సంభవించిన భారీ వరదలకు కొన్ని వారాల ముందే పర్వత వాలులో కదలికలు ప్రారంభమయ్యాయని భారత్-అమెరికా సంయుక్త ఉపగ్రహం నిసార్ గుర్తించింది. అయితే ఆ సంకేతాలను ఎవరూ సకా లంలో విశ్లేషించలేకపోయారని శాస్త్రవేత్తలు తెలి పారు. ఇస్రోకు చెందిన హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ) శాస్త్రవేత్త లు ఈ విషయంపై పరిశోధన చేశారు. 12 మంది పరిశోధకులు సంయుక్తంగా చేసిన ఈ అధ్యయనం జర్నల్ ఆఫ్ ఇండియన్ సొసైటీ ఫర్ రిమోట్ సెన్సింగ్ అనే సైంటిఫిక్ జర్నల్‌లో ప్రచురితమైంది. నేపాల్‌లోని రసువా జిల్లాలో జరిగిన ఈ విపత్తుపై వచ్చిన తొలి శాస్త్రీయ అధ్యయనం ఇదే.

ఉపగ్రహం గుర్తించింది ఇదే..

నిసార్ ఉపగ్రహం ఈ ఏడాది జూన్ 20 నుంచి ఆగస్టు 19 వరకు సేకరించిన రాడార్ సమాచారాన్ని శాస్త్రవేత్తలు పరిశీలించారు. కొండ వాలులో ఒక ప్రాంతం అస్థిరంగా ఉందని, అది వేగంగా కదులుతోందని ఉపగ్రహ సమాచారం వెల్లడించింది. జులై 26 నుంచి ఆగస్టు 19 మధ్య ఈ కదలికలు మరింత స్పష్టంగా కనిపించాయి. కొన్ని ప్రాంతాల్లో భూమి ఐదు మీటర్లకు పైగా కదిలినట్లు ఉపగ్రహం గుర్తించింది. విపత్తు జరిగిన తర్వాత తీసిన ఉపగ్రహ చిత్రాలతో పోల్చి పరిశీలించగా ఈ ప్రమాద సంకేతాలు స్పష్టంగా అర్థమయ్యాయని పరిశోధకులు తెలిపారు. కాగా.. నిసార్ ఉపగ్రహానికి 1.3బిలియన్ డాలర్లు (దాదాపు రూ.12వేల కోట్లు) ఖర్చయ్యాయి. నిరు డు జులై 30న దీనిని ప్రయోగించారు. ఈ ఉపగ్రహం ప్రతి 12 రోజులకు ఒకసారి భూమికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి పంపు తుంది.

ప్రమాదం ఎలా జరిగింది?

ఆగస్టు 26న ఉదయం లాంగ్‌టాంగ్ లిరుంగ్ శిఖరానికి ఉత్తరంగా ఉన్న హిమానీనదం నుంచి భారీగా మంచు, గడ్డకట్టిన నేలలోని రాళ్లు విరిగి పడ్డాయి. ఈ కొండచరియల మొత్తం పరిమాణం సుమారు 9.9 కోట్ల క్యూబిక్ మీటర్లు. ఇది న్యూయార్క్‌లోని ఎంపైర్ స్టేట్ భవనం వంటి 115 భవనాల పరిమాణానికి సమానమని పరిశోధకులు తెలిపారు. ఈ శిథిలాలు సుమారు 2,170 మీటర్ల ఎత్తు నుంచి కిందికి జారాయి. లోయలో 5.9 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత భారీ వరదగా మారాయి. ఈ వరద లెహండే ఖోలా, త్రిశూలి నదీ ప్రాంతాల వెంట సుమారు 72 కిలోమీటర్ల మేర ప్రభావం చూపింది. రహదారులు, వంతెనలు, భవనాలు, సొరంగాలు ధ్వంసమయ్యాయి. నేపాల్--చైనా వాణిజ్య మార్గానికి కూడా తీవ్రనష్టం జరిగిన విషయం తెలిసిందే.

నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



కడప-గ్లోబల్ వార్త

జిల్లాలో ప్రాదేశిక ఎన్నికల నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా జిల్లా పోలీసు శాఖ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నవికేత్ విశ్వ నాథ్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా నామినేషన్ల పరిశీలన జరుగు తున్న కేంద్రాలు, సంబంధిత కార్యాలయాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎటువంటి సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో అనది కార వ్యక్తులు గుమికూడకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తు న్నారు. ఎన్నికల నియమావళి పక్కాగా అమలయ్యేలా, నామినేషన్ల పరిశీలన ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అభ్యర్థులు, ఎన్ని కల అధికారులు తమ విధులను ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చుకునేలా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ప్రాదేశిక ఎన్నికల ప్రక్రియ మొత్తం శాంతియుతంగా జరిగేలా జిల్లా పోలీసు శాఖ అప్ర మత్తంగా ఉంటుందని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు.

ఏపీకి వర్ష సూచన.. తుఫాన్‌గా బలపడనున్న అల్పపీడనం

గ్లోబల్ వార్త - విశాఖపట్నం

అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. బంగాళాఖాతంలో ఉన్న అల్పపడినం కాస్తా, తీవ్ర అల్పపీడనంగా మారిందని తెలిపారు. ఇది ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతుందని చెప్పుకొచ్చారు. ఈరోజు వాయుగుండంగా మారే అవకాశం ఉందని వివరించారు. ఇది పశ్చిమ - వాయువ్య దిశగా పయనించి, అక్టోబర్ 25వ తేదీన తీవ్ర వాయుగుండంగా మారుతుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. అక్టోబర్ 26వ తేదీన ఉదయానికి పశ్చిమ - మధ్య బంగాళాఖాతంలో తుఫాన్‌గా బలపడే ఛాన్స్ ఉందని వెల్లడించారు. అక్టోబర్ 28వ తేదీన ఉదయం నాటికి ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపంలో ఉన్న పశ్చిమ - మధ్య బంగాళాఖాతానికి చేరుకుంటుందని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు.



లోపలి పేజీల్లో
27న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్లు ... 3లో



51వ డివిజన్‌లో ముమ్మరంగా కూటమి ప్రచారం

కడప గ్లోబల్ వార్త : ఇంటింటికీ వెళ్లి ఓట్లు టిడిపి జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డిని ప్రచారం చేపట్టారు. కడప నగర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి మేయర్ అభ్యర్థి శ్రీమతి మల్లి సువర్ణ గారి గెలుపును కాంక్షిస్తూ టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశారు. 51వ డివిజన్ బిల్టాప్ సర్కిల్ సమీపంలోని పోలేరమ్మ గుడి వద్ద నుంచి కూటమి శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచా రాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ, డివిజన్‌లోని సమస్య లను తెలుసుకున్నారు. కడప సమగ్రాభివృద్ధి, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, స్వచ్ఛమైన తాగునీరు మరియు శాశ్వత రోడ్ల నిర్మాణం కూటమి పాలనతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. నగర సమగ్ర ప్రగతి కోసం మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి, కూటమి మేయర్ అభ్యర్థి మల్లి సువర్ణ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



జమ్మలమడుగు మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం

గ్లోబల్ వార్త – జమ్మలమడుగు :

జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 12,13,14వార్డులలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి, ఎక్స్ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, జమ్మలమడుగు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చదిపిరాళ్ళ జ్యోతి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంబాపురం రమణారెడ్డి, భూపేష్ రెడ్డి సోదరి ప్రశాంతి, వార్డ్ అభ్యర్థులు, సరోజ , లక్ష్మీదేవి, సుజాత,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్థానిక ఎన్నికల్లో వంద శాతం గెలుపే లక్ష్యం

విస్తృత ప్రచారంలో టిడిపి నాయకులు

గ్లోబల్ వార్త – పులివెందుల

ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలతో పాటు ప్రతి పట్టణంలోని గ్రామంలోనూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా టీడీపీ, పనిచేస్తుందని టిడిపి సీనియర్ నాయకుడు తుగుట్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, తుగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డులో పర్యటిస్తూ, వార్డు ప్రజలతో ముఖాముఖిగా కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి, కౌన్సిలర్ అభ్యర్థికి తమ విలువైన ఓటు సైకిల్ గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజల అభ్యర్థిస్తూ, కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలు తీరు, మౌలిక వసతుల కల్పన, మరియు 'సూపర్ సిక్స్' పథకాల పురోగతిని ఇంటింటికీ తిరుగుతూ వివరిస్తూ,ప్రచార కార్యక్రమాలు కొనసాగిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ పులి వెందుల మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, గత ప్రభుత్వంలో అస్తవస్తంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేస్తామని, పట్టణంలో ప్రతి వార్డులో ఏ సమస్య తలెత్తిన తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ కల్పిస్తూ, తన సతీమణి గీతా కుమారి మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా, కౌన్సిలర్ అభ్యర్థులను ఒకసారి అవకాశం ఇచ్చి ఆదరించాలని వార్డు ప్రజలు అభ్యర్థించారు. టిడిపి నాయకులు శ్యామ్, అక్రమ్, ఫయాజ్, వల్లెపు శివ, చిన్న, బాబా, భాష, రియాజ్, ఆటో సురేష్, అజిజ్, మ్యూజిబి, ఆసిఫ్, పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

టిడిపి ఎమ్మెల్యేలా... మజాకా!

అన్ రిజర్వుడ్ కావడంతో స్థానిక టీడీపీ నేత నామినేషన్ దాఖలు చేశారు. కానీ ఆ సీటుకు డిమాండ్ రావడంతో ఉదయగిరి మండల స్థాయి నేత జెడ్పీ చైర్మన్ ఆశిస్తున్న వ్యక్తితో నామినేషన్ దాఖలు చేయించారు. డిమాండ్‌ను బట్టి రేటు పెంచుకుంటూ సీటు కేటాయించడంపై స్థానిక నేతలు మండిపడుతున్నారు. వరికుంటపాడు జెడ్పీటీసీకి సంబంధించి బెంగళూరులో బిల్డర్‌గా ఉన్న వ్యక్తికి సీటు ఇస్తానంటూ ఆశ పెట్టారు. కానీ తీరా బహిరంగ మార్కెట్‌లో రేటు పెరగడంతో మరో వ్యక్తికి కేటా యించినట్లుగా తెలుస్తోంది. కూటమి పొత్తుల్లో భాగంగా బీజేపీ ఆశించి తూకంలో సరితూగలేక పోయారని ప్రచారంలో ఉంది.

జెడ్పీ చైర్మన్ సీట్ భలే హాట్ గురూ

జెడ్పీ చైర్మన్ సీటు టీడీపీలో హాట్ కేక్‌గా మారింది. జెడ్పీ చైర్మన్ పోటీ చేసే అభ్యర్థులు తూకంను బట్టి సీటు కేటాయింపు ఉండడంతో ఎమ్మెల్యేల మధ్య కుంపటి రగిలింది. ఆ పార్టీ అధిష్టానమే ఈ సీటుకు రూ.50 కోట్ల రేటు ఫిక్స్ చేయడంతో పలువురు సీనియర్ నేతలు పోటీ పడుతున్నారు. ఇప్పటికే ఈ రేసులో మాజీ ఎమ్మెల్యేలు పోలంరెడ్డి శ్రీనివాసులు, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డితో పాటు మరికొందరు పోటీపడుతున్నారు.

నంద్యాలను జిల్లాగా మార్చి అభివృద్ధి చేశాం

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి




గ్లోబల్ వార్త – బొమ్మలసత్రం

: తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నంద్యాలను జిల్లాగా మార్చి ఎంతో అభివృద్ధి చేశామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం టీడీపీ నాయకులు శుభ్రంగా ఉన్న రోడ్లపైనే రోడ్లు వేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. నంద్యాల పట్టణంలోని 2, 3, 4, 12, 46, 47 వార్డుల్లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యేతో పాటు ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, వైఎస్సార్‌సీపీ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ దాల్‌మిల్ అమీర్‌బాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పారవి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల వచ్చిందన్నారు. నంద్యాలలో ఎనిమిది పార్కులు, ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటయ్యాయన్నారు. పేదలైన 5,500 మందికి ఇళ్లపట్టాలు ఇచ్చామన్నారు. కలెక్టర్, జేసీ భవనాల నిర్మాణాలను చేసి చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి చేశామన్నారు. మళ్లీ అలాంటి పరిపాలన కావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. తాము నంద్యాల్లో చేసిన అభివృద్ధి పనుల్లో సగం కూడా మంత్రి ఫరూక్ చేయలేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక ఒక్కసారి కూడా ప్రజలకు కనిపించలేదన్నారు.

అంతా వసూళ్లే కదా!

పేదలు రోడ్లపై బండ్లు పెట్టుకుని వ్యాపారాలు చేస్తుంటే వందల రూపాయల గేటు వసూలు చేయడం దారుణమని శిల్పా అన్నారు. మార్కెట్ యార్డులో రెండు ఎకరాలను రూ.80కే అద్దెకు తీసుకుని టీడీపీ నేతలు జల్సాలు చేస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కోసం పది మందికి పైగా పేర్లు మార్చారన్నారు. చివరికి జేబులు నింపుకుని నచ్చిన వ్యక్తికి కేటాయించారని విమర్శించారు. నంద్యాల ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నా.. 30 నెలలు గడిచినా.. అభివృద్ధి లేకుండా కేవలం శిలాఫలకాలే కనిపిస్తున్నాయన్నారు. మంత్రి కుమారులను వారాల అబ్బాయిలని ప్రజలు పిలుస్తున్నారన్నారు. గతంలో పేదలకు బియ్యం పంపిణీ చేసేందుకు బండి ఇంటికి వచ్చేదని, ప్రస్తుతం బియ్యం కొనేందుకు టీడీపీ నాయకులు బండి పంపుతున్నారని ఆరోపించారు.



ఫోర్జరీ సంతకాలతో మోసం

ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి వీధిలో ఇసుక, కంకర, రేషన్ బియ్యం లాంటి మాఫియాలు పెరిగిపోయాయన్నారు. గెలుపు కోసం ఫోర్జరీ సంతకాలు చేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఉన్న మహిళను మోసం చేశారని ఆరోపించారు. అనంతరం 2వ వార్డు అభ్యర్థి మునయ్య, 3వ వార్డు అభ్యర్థి మహమ్మద్ యూనీస్, 4వ వార్డు అభ్యర్థి పురంధర్ కుమార్, 5వ వార్డు అభ్యర్థి మజీజ్‌ఖాన్, 11వ వార్డు అభ్యర్థి కలామ్‌బాషా, 12వ వార్డు అభ్యర్థి మస్తాన్‌బాబా, 46వ వార్డు అభ్యర్థి షాదిక్‌బాషా, 47వ వార్డు అభ్యర్థి కాల్వ అసీనా మాట్లాడారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. చైర్మన్ అభ్యర్థి డాక్టర్ దాల్‌మిల్ అమీర్‌బాషాను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ డాక్టర్ శశికళారెడ్డి, జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ అజాద్, నాయకులు భీమునిపల్లి వెంకటసుబ్బయ్య, అరీఫ్ నాయక్, గన్నీ కరీముల్లా పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక సెలవులు..!

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

గ్లోబల్ వార్త – కడప

వైఎస్సార్ కడప జిల్లాలో సాధారణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సెలవులు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సవ రించిన ఎన్నికల ప్రకటన మేరకు నవంబరు 1న కడప నగరపాలక సంస్థ, జిల్లాలోని పురపాలక సంఘాలు, నగర పంచాయతీల పరిధిలో పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు, అలాగే పోలింగ్, ఓట్ల లెక్కింపు కేంద్రాల నిర్వహణకు వీలుగా సెలవులు ప్రకటించారు.

సెలవుల వివరాలు :

అక్టోబరు 31 (శనివారం): పోలింగ్ కేంద్రాలుగా వినియోగించే ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థలు, ఇతర భవనాలకు స్థానిక సెలవు ప్రకటించారు.

నవంబరు 1 (ఆదివారం): పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థ లు, ఇతర ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు, వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు స్థానిక సెలవు ప్రకటించారు. ప్రైవేటు సంస్థల ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు వర్తిస్తుంది.

నవంబరు 3 (మంగళవారం): ఓట్ల లెక్కింపు కేంద్రాలుగా వినియోగించే ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థలు, ఇతర భవనాలకు స్థానిక సెలవు ప్రకటించారు. సెలవుల అమలుకు సంబంధించి జిల్లాలోని అన్ని శాఖల అధిప తులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ఉత్తర్వులను సంబం ధిత జిల్లా అధికారులకు పంపించడంతో పాటు, ఎన్నికల సెలవుల వివరాలను ప్రజల కు విస్తృతంగా తెలియజేయాలని సమాచార, పౌర సంబంధాల శాఖకు సూచించారు.

ఆంజనేయునికి విశేష పూజలు

గ్లోబల్ వార్త – సింహాద్రిపురం



సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు ఆపాలంటూ

వైద్యాధికారి ఆందోళన

జాతీయ అంధత్వ నివారణ ప్రోగ్రాంలో సివిల్ సర్జన్‌గా పనిచేసే డాక్టర్ నాగరాణి డీఎం హెచ్ఓ వేధింపులు తాళలేక శుక్ర వారం కార్యాలయం ఎదుట బైఠాయిం చారు. ఆమె మాట్లా డుతూ.. కార్యాలయంలో ఇద్దరు సివిల్ సర్జన్ డాక్టర్లు, ఇద్దరు పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషి యన్ విధులు నిర్వహించాల్సి ఉండగా తానొక్కదాన్నే పనిచేస్తున్నట్లు చెప్పారు. విధులకు వచ్చి ఎఫ్‌ఆర్ఎస్ వేస్తున్నా అవేవీ కావంటూ అవసరం ఉన్నా లేకపోయినా డీఎంహెచ్ఓ వద్దకు రావాలని ఆదేశిస్తున్నా రని వాపోయారు. ఇటీవల ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వ హించాలంటూ పిలిపించి మధ్యాహ్నం వరకు వేచిఉండేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాకుండా సెలవులు మంజూరు చేయక పోగా, జీతాల బిల్లులు కూడా సకాలంలో చేయకుండా నిలుపుదల చేస్తూ అవమా నిస్తున్నారని వాపోయారు. ఈనెల 16 నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు మెడికల్ లివ్ మంజూరు చేయాలని కోరినా సమాధానం ఇవ్వకుండా వేధిస్తున్నారన్నారు. దీంతో విసు గు చెంది డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట బైఠాయించానని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న డీఎంహెచ్ఓ రాత్రి సమయంలో డీడీఓ విధులు తొలగించి ఇంకో అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై డీఎంహెచ్ఓ డాక్టర్ శారదాబాయిని 'సాక్షి' వివరణ కోరగా అధికారి మెడికల్ లివ్‌లో వెళ్లిందని, ఇప్పుడు తమకు ఎలాంటి సమాచారం లేకుండా విధుల్లో ఉన్నారని, ఇలాంటి చర్యలు తీసుకోవడం మంచిది కాదన్నారు.

పీసీ పీఎన్‌డీటీ యాక్ట్‌పై విస్తృత ప్రచారం

కర్నూలు (హాస్పిటల్) గ్లోబల్ వార్త :

పీసీ పీఎన్‌డీటీ యాక్ట్‌పై విస్తృత ప్రచారం చేయనున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ వై.కామే శ్వరప్రసాద్ చెప్పారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పీసీ పీఎన్ డీటీ అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. కొత్త స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యు వల్ స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, మాడిఫికేషన్ కోసం వచ్చిన దరఖాస్తులను సభ్యులు పరిశీ లించారు. అన్ని పత్రాలు సరిగ్గా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తగా రెండు, రెన్యువల్ 8, మాడిఫికేషన్ దరఖాస్తులు ఏడింటిని ఆమోదించారు. ఈ సందర్భంగా డాక్టర్ వై.కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ ఆమోదం కోసం పంపాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పీసీ పీఎన్‌డీటీ యాక్ట్ గురించి అవగాహన కల్పించాలన్నారు. ఏపీఎస్ ఆర్‌టీసీ బస్సుల్లో స్టిక్కర్లు, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పోస్టర్లు అతికించడం, హోర్డింగ్‌ల ఏర్పాటు చేయాలన్నారు. యాక్ట్ ప్రకారం గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎల్.భాస్కర్, పీసీ పీఎన్‌డీటీ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఉమ, వైద్యాధికారులు స్నిగ్ధ, సుహాసిని, పద్మలత, ఎన్‌జీవోలు ఎం.నాగరాజు, కొమ్ముపాలెం శ్రీని వాసులు, డెమో ప్రకాష్‌రాజు పాల్గొన్నారు.



కడప నగర ఎన్నికలపై కార్పొరేటర్ అభ్యర్థులు, ఇన్‌చార్జిలకు దిశానిర్దేశం

గ్లోబల్ వార్త – కడప

కడప నగరంలోని మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ ఎస్.బి. అంజద్ భాషా గారి కార్యాలయంలో 66 డివిజన్లకు చెందిన కార్పొరేటర్ అభ్యర్థులు, డివిజన్ ఇన్‌చార్జిలతో రాబోయే ఎన్నికల నేపథ్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజద్ బాషా, మాజీ మేయర్లు కె.సురేష్ బాబు, పాకా సురేష్, ఎస్ఈసీ సభ్యులు మాసీమ బాబు పాల్గొని ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కడప నగర మేయర్ అభ్యర్థి బండి దీప్తి రెడ్డి గారికి మద్దతుగా ప్రజలను నేరుగా కలుసుకుని, వారి సమస్యలను తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించాలని అభ్యర్థులకు, ఇన్‌చార్జిలకు సూచిం చారు. ప్రజలతో సమన్వయం పెంచుకుంటూ, ప్రతి డివిజన్‌లో సమర్థవంతంగా ప్రచారం నిర్వహించి, ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించే దిశగా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



అభివృద్ధే ధ్యేయంగా ముందడుగు

13,14వ వార్డుల్లో వై.ఎస్. ప్రమీలమ్మ, వై.ఎస్.శిల్పారెడ్డి విస్తృత పర్యటన

గ్లోబల్ వార్త – పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ లక్ష్యంగా ముమ్మర ప్రచారం సాగిస్తోంది.స్థానిక 13వ మరియు 14వ వార్డులలో శుక్రవారం పార్టీ ముఖ్య నాయకురాళ్లు వై.ఎస్. ప్రమీలమ్మ,వై.ఎస్.శిల్పారెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.వార్డుల్లోని వీధివీధినా పర్యటిస్తూ ప్రజలతో మమేకమై ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విస్తృతంగా అభ్యర్థించారు. ఘన స్వాగతం పలికిన వార్డు ప్రజలు ప్రచారంలో భాగంగా 13,14వ వార్డులకు చేరుకున్న వై.ఎస్.ప్రమీలమ్మ,వై.ఎస్. శిల్పారెడ్డిలకు స్థానిక మహిళలు, యువకులు,పార్టీ కార్యకర్తలు హారతులు పట్టి,పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు.ప్రచార ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తల నినాదాలతో వార్డుల పరిసరాలు మార్మోగాయి. వై.ఎస్.ప్రమీలమ్మ,శిల్పారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల సమగ్ర అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.స్థానిక వార్డుల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ,పారిశుద్ధ్య మెరుగుదలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు.?పులివెందుల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థినితో పాటు 13,14వ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.వార్డుల అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందని పేర్కొన్నారు.స్థానిక వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌ఛార్జ్‌లు, మహిళా విభాగం ప్రతినిధులు,యువజన విభాగం నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



పులివెందులలో 'చెప్పాం.. చేస్తున్నాం' ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

గ్లోబల్ వార్త – పులివెందుల

పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'చెప్పాం.. చేస్తున్నాం' ప్రచార కార్యక్రమ పోస్టర్‌ను పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి, పులివెందుల నియోజకవర్గ పరిశీలకుడు సామకోటి ఆదినారాయణ ఆవిష్కరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందనే సందేశాన్ని ఈ పోస్టర్ పజల్లోకి తీసుకెళ్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకువస్తూ సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



కౌన్సిలర్ అభ్యర్థి ఖలందర్‌కు మద్దతుగా

వైయస్ మనోహర్ రెడ్డి ఇంటింటి ప్రచారం

గ్లోబల్ వార్త - పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం ఊపందు కుంది. శనివారం భాకరాపురం పరిధిలోని నరసా రెడ్డి పెట్రోల్ బంక్ పక్క వీధి,ఆటోనగర్ వెనుక ప్రాంతాల్లో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనో హర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. స్థానిక కౌన్సిలర్ అభ్యర్థి ఖలందర్ తరపున వారు ఇం టింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భం గా వారు కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ను ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్య లను తెలుసుకున్నారు.అనంతరం వైయస్ మనో హర్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నా మని, ఈ వార్డులో నెలకొన్న డ్రైనేజీ, తాగునీరు, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాల వంటి మౌలిక వసతుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తమ అభ్యర్థి ఖలందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాలనీవాసులను కోరారు. అభ్యర్థి ఖలందర్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేసుకునే అవ కాశాన్ని కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



మురారి చింతలలో మేఘ మధనం

గ్లోబల్ వార్త - లింగాల

లింగాల మండలం మురారిచింతల గుట్టపై శనివారం ఉదయం వరుణుడి కోసం మేఘమధనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా పెద్దకూడాల రమణారెడ్డి ఆధ్వర్యంలో మురారిచింతల గ్రామానికి చెందిన నారాయణరెడ్డి కార్యక్రమాలు కొనసాగగా కిలో అవు నెయ్యి, కిలో పచ్చ కర్పూరంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని వీటి ఫలితాల కారణంగా ఆకాశం మేఘామృతమై వర్షం కురిసే అవకాశం అధికంగా కలదని నిర్వాహకులు పేర్కొన్నారు.



కొనసాగుతున్న చాతుర్మాస వ్రత దీక్ష

గ్లోబల్ వార్త - లింగాల

లింగాల మండలం వెలిదండ్ల దేవరకోన హరి హరక్షేత్రంలో భక్తి భావంతో చాతుర్మాస వ్రత దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా 88 వ రోజు కొనసాగుతున్న చాతుర్మాస వ్రత దీక్షలో భాగంగా ప్రస్తుతం వాల్మిక రామాయణంలో రావణుడు శ్రీరామునికి యుద్ధకాండ పఠనం కొనసాగుతోందని నవంబర్ 24 కార్తీక పౌర్ణమి రోజు వ్రత దీక్ష ముగియనున్నదని వెలిదండ్ల హరిహర క్షేత్ర భాగవత భక్త సమాజం నిర్వహన లో పరిసర గ్రామాల దాతల సహకారంలతో విజయవంతంగా కొనసాగుతుందని తెలియజేశారు.

కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి

పులివెందులలో కూటమి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం



గ్లోబల్ వార్త - పులివెందుల

కూటమి అభ్యర్థులకు పులివెందుల ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని, ఇంటింటా ప్రచార కార్యక్రమాలలో లమాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి వార్డు ప్రజలు అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాలు కొనసాగించారు. శనివారం,పులివెందుల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారి, కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి మహిళా అభ్యర్థులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

27న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్లు

కలెక్టర్ శ్యాం ప్రసాద్ వెల్లడి

గ్లోబల్ వార్త - పెనుగొండ

మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులందరికీ ఈనెల 27న పోస్టల్ బ్యాలెట్లు అందజేస్తామని, ఉద్యోగులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులు సంబంధిత మున్సిపాలిటీల ద్వారా పోస్టల్ బ్యాలెట్ పొందవచ్చన్నారు.

నిబంధనలు పక్కాగా పాటించాలి..

పెనుకొండ రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొంటున్న ఉద్యోగులంతా తప్పనిసరిగా ఎన్నికల కమిషన్ నిబంధ లన్నీ పక్కాగా పాటించాలని కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం ఆయన పెనుకొండ ఎంపీడీఓ కార్యాలయంలో సాగుతున్న ఎంపీటీసీల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పరిశీలించారు. ఇప్పటి వరకూ ఎన్ని నామినేషన్లు దాఖలయ్యాయంటూ ఎన్నికల అధికారులను ఆరా తీశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా, నిబంధనల మేరకు వ్యవహరించాలన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం కల్పించాలని పోలీసులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ ఆనంద్ కుమార్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ స్వాతి, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.



కలుపు మొక్కలు తినేందుకు మేకలకు ఉద్యోగం

జపాన్‌లో వినూత్న ప్రయోగం! వీడియో వైరల్

కలుపు మొక్కలను తొలగించేందుకు సాధారణంగా గడ్డి కోసే యంత్రాలను ఉపయోగిస్తారు. కానీ జపాన్‌లోని టోక్యోలో ఓ రైల్వేస్టేషన్ ఇందుకు భిన్న మైన మార్గాన్ని ఎంచుకుంది. యంత్రా లకు బదులుగా రెండు మేకలను రంగంలోకి దించింది. యోత్సుయా రైల్వే స్టేషన్‌లో పెరిగిపోయిన కలుపు మొక్కలను తినేందుకు నాగి, పోక్కే అనే రెండు మేకలను నియమించింది. అక్టో బర్ ప్రారంభంలో చేపట్టిన ఈ వినూత్న ప్రయోగం ప్రయాణికులను, అటుగా వెళ్లేవారిని ఆకర్షి స్తోంది. మేకలు గడ్డిని మేస్తుండటాన్ని చూసేందుకు చాలా మంది ఆగిఫొటోలు తీసుకుంటున్నారు. దీంతో స్టేషన్ పరిసరాల్లో ఈ రెండు మేకలు ప్రత్యేక ఆకర్షణగా మారాయి.

స్టేషన్ సిబ్బంది ప్రతిపాదన మేరకు ఈస్ట్ జపాన్ రైల్వే కంపెనీ (జేఆర్ ఈస్ట్) ఈ ప్రయోగాన్ని చేపట్టినట్లు తెలుస్తోం ది. కలుపు మొక్కలను సహజ పద్ధతిలో నియంత్రించడంతో పాటు గడ్డి కోసే యంత్రాల వినియోగానికి ప్రత్యామ్నా యాన్ని అన్వేషించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. నాగి, పోక్కే మేకలు డిసెంబర్ వరకు స్టేషన్‌లో ఉండ నున్నాయి. లక్ష్యంగా పెట్టు కున్న కలుపు మొక్కలను పూర్తిగా తినేస్తే వాటి పని అంతకుముందే ముగియ వచ్చు. మేకల సంరక్షణ బాధ్యతను స్టేషన్ సిబ్బంది చూసుకుంటున్నారు. సాధారణ నిర్వ హణ పనిని వినూత్న ప్రయోగంగా మార్చిన ఈ ఆలోచన అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పోలియోపై అవగాహన కార్యక్రమం



గ్లోబల్ వార్త : పులివెందుల

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టూ ఆధ్వర్యంలో డాక్టర్ బి శ్రీనివాసులు అధ్యక్షతన విద్యార్థులలో పోలియోపై అవగాహన కల్పించి విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగినది వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత ఈ కార్యక్రమం లో పోలియో వ్యాధి లక్షణాలు, వ్యాప్తి, నివారణ చర్యలు, టీకాల ప్రాముఖ్యత గురించి వివరించారు. పోలియో ఒక వైరస్ ద్వారా వ్యాపించే అంటువ్యాధి. ఇది ముఖ్యంగా చిన్నపిల్లల నాడీ వ్యవస్థపై ప్రభావం చూపి శాశ్వత వైకల్యానికి కారణమవుతుంది. పోలియోను నివారించడానికి టీకాలు అత్యంత ముఖ్యమైనవి. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు ప్రభుత్వం సూచించిన షెడ్యూల్ ప్రకారం పోలియో టీకాలు వేయించాలి.ఈ ఏడాది ప్రపంచ పోలియో దినోత్సవం అక్టోబర్ 24న నిర్వహిస్తున్నారు. 2026 థీమ్‌గా ఈ సందర్భంగా పోలియో నిర్మూలనకు కృషి చేస్తున్న వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకుల సేవలను అభినందించారు. భారతదేశం 2014లో పోలియో రహిత దేశంగా ధృవీకరణ పొందినప్పటికీ, పిల్లలందరికీ టీకాలు అందించడం, వ్యాధి పర్యవేక్షణ కొనసాగించడం అవసరమని కేంద్ర ఆరోగ్య మంత్రి సూచించారు. పోలియోకు టీకా - ప్రతి చిన్నారికి రక్షణ; పోలియో రహిత సమాజమే మన లక్ష్యం!" ఎన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

పార్కింగ్ స్థలం కోసం హత్య

స్నేహితులే చంపేశారు..



పార్కింగ్ కోసం మొదలైన వివాదం ఓ వ్యక్తి ప్రాణం తీసింది. పంజాబ్‌లోని అమృత్‌సర్ లో నిన్న (శుక్రవారం) అర్ధరాత్రి జరిగిందీ ఘటన. అయితే ఆ వ్యక్తిని తన స్నేహితులే చంపినట్టు తెలుస్తోంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమృత్‌సర్‌లోని ఆనంద్ అవెన్యూలో అమిత్ సబర్వాల్ అనే వ్యక్తి నివాసముంటున్నారు. ఆయన స్నేహితులు అభీ షా, సన్నీ షా, రితిక్ షా (ముగ్గురూ అన్నదమ్ములు) కూడా అక్కడే నివసిస్తున్నారు. శుక్రవారం నైట్ పార్టీ నుంచి ఇంటికి వచ్చిన అమిత్.. తన పార్కింగ్ స్థలంలో స్నేహితులు స్కూటర్‌ను పార్క్ చేయడం చూశారు. దీంతో స్థలాన్ని ఖాళీ చేసి, తన వాహనానికి చోటు ఇవ్వాలని ఆయన అడిగారు. ఇందుకు స్నేహితులు నిరాకరించారు. ఇలా వీరి మధ్య గొడవ మొదలై.. మాటామాటా పెరిగింది. ఒక్కసారిగా క్షణికావేశానికి గురైన అభి షా దేశి తుపాకీతో అమిత్‌పై కాల్పులు జరిపారు.

ఈ దాడిలో అమిత్ సబర్వాల్ తీవ్రంగా గాయపడ్డారు. కాల్పుల శబ్దాలు విన్న ఆయన కుటుం బ సభ్యులు ఎవరో టపాసులు పేలుస్తున్నారను కున్నారు. కానీ బయటకొచ్చి చూస్తే.. అమిత్ రక్తపు మడుగులో పడి ఉన్నారు. ఆయనను ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యంలో మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. సీసీటీవీ పరిశీలించి, నిందితులు అభీ షా, సన్నీ షా, రితిక్ షాలను అదుపులోకి తీసుకున్నారు. అమిత్‌పై ఆరు రౌండ్లు ఫైర్ చేసినట్టు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు.

సూపర్ ఎల్‌నినో ముప్పు.. నీటిని పొదుపుగా వాడండి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

గ్లోబల్ వార్త - ఖమ్మం

సూపర్ ఎల్‌నినో ప్రభావంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని చింతకాని మండలం కొదుమూరులో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం మాట్లాడారు. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని తెలిపారు. వర్షాలు తగ్గి, నీటి వనరులు ఎండిపోతే తాగునీటికి కూడా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని కాపాడుకోవాలని.. వాటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించాలని కోరారు. పశువులు, ఇతర జీవరాశులకు నీటి కొరత రాకుండా చూడాలని, ఆహార పదార్థాల కొరత ఏర్పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని భట్టి విక్రమార్క వెల్లడించారు. కరోనా సమయంలో సమష్టిగా స్పందించినట్టే.. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి కూడా ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

సూపర్ ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ కూడా పెరిగే అవకాశం ఉందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 2023లో 15,493 మెగావాట్లుగా ఉండగా, 2026 నాటికి 20,018 మెగావాట్లకు చేరిందని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో నిరంతరాయంగా సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ ముందస్తు ఏర్పాట్లు చేస్తోందన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్న 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లలో సుమారు 15 లక్షల పంపుసెట్లకు భూగర్భజలాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. భూగర్భజలాలు లేని ప్రాంతాల్లో మోటార్లను ఉపయోగించకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి వనరులను నిర్లక్ష్యంగా వినియోగిస్తే భవిష్యత్తులో తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, నీటిని పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

ద్రవ్యోల్బణంలోనూ తక్కువ ధరకే ఫుడ్

మెక్‌డొనాల్డ్‌కు కస్టమర్ల క్యూ

ఖర్చులు పెరిగినప్పుడు సాధారణంగా మనలో చాలా మంది హోటళ్లు, రెస్టారెంట్లలో తినడం తగ్గిస్తారు. ఖర్చులను తగ్గించుకునే ప్రయత్నం చేస్తారు. అదే సమయంలో తక్కువ ధరకు మంచి ఆహారం అందించే రెస్టారెంట్ల వైపు చూస్తారు. దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఆగస్టులో 4.83 శాతం ఉండగా, సెప్టెంబర్‌లో అది 5.54 శాతానికి పెరిగింది. ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం కూడా 5.97 శాతం నుంచి 7.74 శాతానికి పెరిగింది. ఈ పరిస్థితుల్లో వినియోగదారులకు తక్కువ ధరకు ఆహారం అందిస్తూ ఖర్చులను నియంత్రించడంపై వెస్ట్‌లైఫ్ ఫుడ్‌వరల్డ్ దృష్టి పెట్టింది. ఈ సంస్థ పశ్చిమ, దక్షిణ భారతదేశంలో మెక్‌డొనాల్డ్స్ రెస్టారెంట్లను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా రూ.99కే భోజనం అందిస్తోంది. ఆ సంస్థ సీఈఓ అక్షయ్ జాటియా మాట్లాడుతూ.. పరిస్థితులు కష్టంగా ఉన్నప్పటికీ మెక్‌డొనాల్డ్స్ మంచి ధరకు ఆహారం అందిస్తోందని చెప్పారు. ధరలను భారీగా తగ్గించకుండా, ఎక్కువగా పెంచకుండా వినియోగదారులకు మంచి ఆహారం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

కంపెనీ అమ్మకాలు ఇలా..

సెప్టెంబర్ త్రైమాసికంలో వెస్ట్‌లైఫ్ ఫుడ్‌వరల్డ్ మంచి వృద్ధిని నమోదు చేసింది. ఆదాయం నిరుటితో పోలిస్తే 16 శాతం పెరిగి రూ.747 కోట్లకు చేరింది. స్టోర్‌లో అమ్మకాలు 10. శాతం పెరిగాయి. కస్టమర్ల సంఖ్య ప్రతి నెలా రెండంకెల శాతంలో పెరిగింది. రెస్టారెంట్‌లో కూర్చొని తినే వారి అమ్మకాలు 17 శాతం పెరిగాయి. పార్సిల్, ఇతర మార్గాల్లో జరిగే అమ్మకాలు 15 శాతం పెరిగాయి. ధరల పెరుగుదల ఉన్నప్పటికీ.. మెక్‌డొనాల్డ్స్‌కు వస్తున్న కస్టమర్ల సంఖ్య పెరుగుతూనే ఉంది.



రూ.99కే కస్టమర్లకు గాలం

వెస్ట్‌లైఫ్ గత సంవత్సరం నుంచే తక్కువ ధరలకు ఆహారం అందిస్తోంది. మొదట పశ్చిమ భారతదేశంలో రూ.99కే ఆహారం అందించి చూసింది. తర్వాత దక్షిణ భారతదేశంలో కూడా ఆ విధానాన్ని అమలు చేసింది. ఈ పథకంతో కొత్త కస్టమర్లను ఆకర్షించడంతో పాటు, ఇప్పటికే వచ్చిన వారు మళ్లీమళ్లీ రెస్టారెంట్‌కు వచ్చేలా చేయాలని కంపెనీ భావిస్తోంది. అక్టోబర్‌లో జరిగిన కంపెనీ సమావేశంలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ కర్రా మాట్లాడుతూ.. గత త్రైమాసికాలతో పోలిస్తే డిస్కౌంట్లను పెంచకుండానే తమ తక్కువ ధరల పథకాన్ని మరింత బలోపేతం చేశామన్నారు. కొన్ని సందర్భాల్లో డిస్కౌంట్లను తగ్గించడం ద్వారా పెరుగుతున్న ఖర్చులను నియంత్రించామని కూడా చెప్పారు.

బోర్డ్ ఆఫ్ విజిటర్స్ కమిటీ ఆధ్వర్యంలో

కడప కేంద్ర కారాగారం సందర్శన

గ్లోబల్ వార్త - కడప

బోర్డ్ ఆఫ్ విజిటర్స్ కమిటీ చైర్మన్, గౌరవ జిల్లా ప్రధాన న్యాయాధికారి జి .రామ గోపాల్ వారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కడపలోని కేంద్ర కారాగారం మరియు మహిళా ప్రత్యేక కారాగారాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సందర్శనలో భాగంగా కమిటీ సభ్యులు కారాగారాల్లోని ఖైదీల రూమ్ లు, వంటశాలలు, హాస్పిటల్, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ, ఖైదీలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, వసతి సౌకర్యాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఖైదీలు వివిధ వృత్తి నైపుణ్యాల ద్వారా తయారు చేస్తున్న వస్తువులు, వాటి తయారీ ప్రక్రియ, చేపడుతున్న పనుల వివరాలను పరిశీలించి, ఈ కార్యకలాపాల నిర్వహణపై అధికారులతో చర్చించారు. ఖైదీల న్యాయపరమైన అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కమిటీ, వారి కేసులకు సంబంధించి హైకోర్టులో దాఖలైన అప్పీళ్లు, వాటి ప్రస్తుత స్థితిగతుల గురించి సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకుంది. ఖైదీలకు న్యాయ సహాయం అందుబాటులో ఉన్న తీరు, న్యాయపరమైన పరిష్కారాల కోసం తీసుకుంటున్న చర్యలను సమీక్షించింది. ఈ సందర్భంగా ఖైదీల హక్కుల పరిరక్షణ, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, పరిశుభ్రమైన వాతావరణం, ఆరోగ్య సంరక్షణ, న్యాయ సహాయం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ, సంబంధిత నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని కమిటీ సూచించింది. ఈ తనిఖీ కార్యక్రమం ద్వారా కారాగారాల్లోని సౌకర్యాలు, ఖైదీల సంక్షేమం, న్యాయపరమైన అంశాలపై సమగ్రంగా వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు, గౌరవ ఫర్ డిస్ట్రిక్ కలెక్టర్ కం డి.ఆర్.ఓ శ్రీ కె.మల్లికార్జునుడు, డి.యం.హెచ్.ఓ శ్రీ యుగంధర్, పి.డబ్ల్యూ.డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పి.చెంగలరాయుడు, డి.ఈ.ఓ డా.ఎస్.షంషుద్దీన్, డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ సి.లక్ష్మి నారాయణ, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీ ఎ.సురేష్ కుమార్, డిస్ట్రిక్ట్ అగ్రికల్చరల్ జాయింట్ డైరెక్టర్ యం.సుబ్రమణ్యేసు రావు, పురుషుల మరియు ప్రత్యేక మహిళ కారాగారముల సూపరింటెండెంట్ లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.



మైక్రో అబ్జర్వ్‌లే ఎన్నికలకు ముఖ్యం

ఎన్నికల అబ్జర్వర్ హెప్సిబా రాణి

గ్లోబల్ వార్త ఒంగోలు సబర్బన్ : రాష్ట్ర ఎన్నికల సంఘానికి, జిల్లా ఎన్నికల పరిశీలకులకు క్షేత్రస్థాయిలో పనిచేసే మైక్రో అబ్జర్వర్లే కళ్లు, చెవులు వంటి వారని జిల్లా ఎన్నికల పరిశీలకులు కె. హెప్సిబా రాణి అన్నారు. ప్రకాశం భవనంలో మైక్రో అబ్జర్వర్లకు శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజా బాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెప్సిబా రాణి మాట్లాడుతూ పోలిం గ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన, బీఎల్‌వో హెల్ప్ డెస్క్, ఇతర సౌకర్యాలను సూక్ష్మ స్థాయిలో పరిశీలించడంలో మైక్రో అబ్జర్వర్లదే కీలకపాత్ర అన్నారు. ఎన్నికల మాన్యువల్ ప్రకారం ఈ దిశగా విధులపై అవగాహన పెంచుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది అందరికీ అవసరమైన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. మైక్రో అబ్జర్వర్లు కూడా పూర్తిస్థాయి అవగాహనతో విధులకు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శిక్షణతో పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, చెక్ లిస్ట్ ద్వారా విధులపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. బ్యాలెట్ బాక్స్‌లను నిర్వహించే విధానంపైనా ప్రత్యక్ష అవగాహన కల్పించేలా శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. సమావేశంలో అర్బన్ ఎలక్షన్ నోడల్ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఎల్.డీ.ఎం.రమేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజా మ్యాత్యూ పాల్గొన్నారు.

మైదుకూరు మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌లో మార్పులు

గ్లోబల్ వార్త - మైదుకూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు మైదుకూరు పురపాలక సంఘం రెండో సాధారణ ఎన్నికలకు సంబంధించి సవరించిన ఎన్నికల షెడ్యూల్‌ను మున్సిపల్ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే 2026 అక్టోబర్ 16 నుంచి 18 వరకు, అలాగే అక్టోబర్ 23, 24 తేదీల్లో నామినేషన్ల దాఖలు చేసిన అభ్యర్థులకు సంబంధించి అక్టోబర్ 25వ తేదీ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామి నేషన్ల పరిశీలన, ఉప సంహరణ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 3గంటల తర్వాత ఎన్నికల్లో పోటీ చేసే అభ్య ర్థుల తుది జాబితాను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ ప్రకారం మైదుకూరు పురపాలక సంఘానికి నవంబర్ 1, 2026న పోలింగ్, నవంబర్ 3, 2026న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

ఏపీలో ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలపై ఉత్కంఠ

ఎంపిటిసి, జడ్‌పిటిసి స్థానాల పంపకాలపై కూటమి నేతల మధ్య కీలక చర్చలు.. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సీట్ల సర్దుబాటుపై కసరత్తు. బీజేపీకి 30జడ్‌పిటిసి, 30 ఎంపీపీ. 100కు పైగా ఎంపిటిసి స్థానాలు కేటాయించే అవకాశం.జనసేన సీట్ల పంపకాలపై ఇంకా వీడని సస్పెన్స్.. 30 శాతం స్థానాలు ఇవ్వాలని పట్టుబడుతున్న పవన్. సుమారు 3వేల ఎంపిటిసి, 200 జడ్‌పిటిసి స్థానాలు కోరుతున్న జనసేన. పవన్ ప్రతిపాదనపై కూటమి నేతల సుదీర్ఘ చర్చలు. నేడో, రేపో సీట్ల పంపకాలపై తుది నిర్ణయం.

ప్రాదేశిక ఎన్నికల నామినేషన్ల పరిశీలనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

చిలమత్తూరు , లేపాక్షి ,నామినేషన్ల పరిశీలన కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

గ్లోబల్ వార్త - పుట్టపర్తి



జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్‌తెలిపారు. శనివారం నామినేషన్ల పరిశీలన ప్రారంభమైన నేపథ్యంలో ఎస్పీ చిలమత్తూరు, లేపాక్షి నామినేషన్ల పరిశీలన కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లోకి అనధికార వ్యక్తులను అనుమతించరాదని, నామినేషన్ పరిశీలన కేంద్రాలకు100, మీటర్ల దూరంగా ఉండాలని ,ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అంతా ప్రశాంత వాతావరణంలో కొనసాగేలా పోలీసు శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎస్పీ గారి వెంట డిఎస్పి రవిబాబు, సిఐ లు జనార్ధన్, లక్ష్మీ కాంత్ రెడ్డి ఎస్ఐ లు,శ్రీధర్ , నరేంద్ర సిబ్బంది ఉన్నారు.

బాబు పాలనలో ప్రజాస్వామ్యం హత్య

ఓటమి భయంతోనే దౌర్జన్యకాండ? మహిళా అభ్యర్థుల పట్ల దుశ్శాసన పర్వం? : భూమన కరుణాకరరెడ్డి



గ్లోబల్ వార్త - కడప జిల్లా

ఈరోజున రాష్ట్రం టీడీపీ గుండాల చేతుల్లో పడి చిక్కుకుందని భూమన ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప జిల్లా నందలూరులో ఏకంగా అధికార పార్టీకి చెందిన నేత కోడూరు బాలసుబ్రమణ్యం వాళ్ల అమ్మని నామినేషన్ వేయించే క్రమంలో నామినేషన్ కేంద్రం వద్ద అదే పార్టీకి చెందిన వారితోనే గొడవపడ్డారన్నారు. ఈ కొట్లాటలో ఆయన తన రివాల్వర్ గాల్లో కాల్చి స్పైర విహారం చేశారన్నారు. ఆయన చేతిలోని తుపాకీని 2024 ఎన్నికల సమయం నుంచి తిరుపతి ఈస్ట్ పోలీసులు ఎందుకు రికవరీ చేసుకోలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీస్‌శాఖ వ్యవస్థ తీరు ఇదన్నారు.లి : రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు ప్రభుత్వం హత్య చేసిందని వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ భూమన కరుణాకరరెడ్డి ద్వజమెత్తారు. శుక్రవారం ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నామినేషన్లు వేయనీయకుండా ఎక్కడికక్కడ అడ్డుకోవడం, మహిళా అభ్యర్థుల నామినేషన్లు లాక్కొని దుశ్శాసన పర్వాన్ని కొనసాగించడంపై ఆయన మండిపడ్డారు. నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్న ఘటనలు ప్రతిచోటా జరిగాయన్నారు. బీహార్‌ను మించి దాడులకు దిగడం అధికార పార్టీ దుశ్చర్యలకు నిదర్శనమన్నారు. దీనికారణంగానే రాష్ట్రంలో ఎన్నడూ జరగని విధంగా సుప్రీంకోర్టు ఆదేశాలతో నామినేషన్లు వేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ క్రమంలోనే వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అభ్యర్థులు తిరుపతిలో 18 వార్డులకు 20 మంది పోలీసుల సమక్షంలో కలెక్టరేట్‌లో నామినేషన్లు దాఖలు చేశారన్నారు. ఈ పరిస్థితికి ప్రధాన కారణం శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసు, అధికార యంత్రాంగం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి అధికార పార్టీ నాయకులకు దాసోహం కావడమేనన్నారు. పోలీసులు ఉన్న చోటనే సంఘ విద్రోహులు నామినేషన్లు అడ్డుకుంటున్నా ప్రేక్షక పాత్ర పోషించారన్నారు.

ప్రత్యేక రైళ్లలో 25 వేలకుపైగా బెర్తులు ఖాళీ..


రిజర్వేషన్ ఖాళీలను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే

సికింద్రాబాద్-శ్రీకాకుళం మార్గంలో నడిచే ప్రత్యేక రైళ్లలో 5,700, చర్లపల్లి-శ్రీకాకుళం మధ్య 2,700, సికింద్రాబాద్-నహర్‌లగున్ మార్గంలో 3,200, చర్లపల్లి-సత్రగచ్చి 500, చర్లపల్లి-బ్రహ్మాపూర్ మార్గంలో నడిచే రైళ్లలో 1,400 బెర్తులు ఖాళీ ఉన్నట్లు వెల్లడించారు. అలాగే, సికింద్రాబాద్-విశాఖపట్నం 700, జాల్నా-తిరుపతి 1600, నాందేడ్-తిరుచానూర్ 3300, చర్లపల్లి-నర్సపూర్ 2,000, సికింద్రాబాద్-కాకినాడ మార్గంలో 3,200 బెర్తుల లభ్యత ఉందన్నారు. ప్రత్యేక రైళ్లలో 25వేలకుపైగా బెర్తులు ఖాళీగా ఉన్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. పండుగ సీజన్‌లో ప్రయాణికుల సౌలభ్యం కోసం దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 10 మార్గాల్లో 42 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు. అక్టోబరు 25నుంచి నవంబరు 27వరకు నడిచే ఆయా ప్రత్యేక రైళ్లలో బెర్తులను అడ్వాన్స్ రిజర్వేషన్ ద్వారా పొందవచ్చని ప్రయాణికులకు ఆయన సూచించారు. సికింద్రాబాద్-శ్రీకాకుళం మార్గంలో నడిచే ప్రత్యేక రైళ్లలో 5,700, చర్లపల్లి-శ్రీకాకుళం మధ్య 2,700, సికింద్రాబాద్-నహర్‌లగున్ మార్గంలో 3,200, చర్లపల్లి-సత్రగచ్చి 500, చర్లపల్లి-బ్రహ్మాపూర్ మార్గంలో నడిచే రైళ్లలో 1,400 బెర్తులు ఖాళీ ఉన్నట్లు వెల్లడించారు.



అలాగే, సికింద్రాబాద్-విశాఖపట్నం 700, జాల్నా-తిరుపతి 1600, నాందేడ్-తిరుచానూర్ 3300, చర్లపల్లి-నర్సపూర్ 2,000, సికింద్రాబాద్-కాకినాడ మార్గంలో 3,200 బెర్తుల లభ్యత ఉందన్నారు.

వనాటు దీవుల సమీపంలో 7.2 తీవ్రతతో భారీ భూకంపం



దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలోని వనాటు దీవుల సమీపంలో శనివారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 7.2 తీవ్రతతో భూకంపం నమోదైంది. దీంతో సునామీ ముప్పుపై ఆందోళన నెలకొంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అమెరికా భూగర్భ పరిశోధన సంస్థ వెల్లడించింది. అయితే, భూకంపం వల్ల జరిగిన నష్టం, ప్రాణ నష్టంపై అధికారిక వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.వనాటు దీవుల్లోని సోలా ప్రాంతానికి పశ్చిమంగా సుమారు 200 కిలోమీటర్ల దూరంలో భూకంపం వచ్చినట్లు యూఎస్జీఎస్ తెలిపింది. సముద్ర గర్భంలో భూమికి సుమారు 10 కిలోమీటర్ల లోతులో దీని కేంద్రం ఉన్నట్లు వెల్లడించింది. భూకంప కేంద్రం సముద్రంలో తక్కువ లోతులో ఉండటంతో సమీప తీర ప్రాంతాలపై ప్రభావం ఎలా ఉం టుందనే అంశంపై అధికారులు దృష్టి సారించారు. అలాగే, ఇప్పటివరకు ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ చేయలేదు. వనాటు ప్రాంతం భూకం పాలు తరచుగా సంభవించే పసిఫిక్ అగ్ని పర్వత వలయం (రింగ్ ఆఫ్ ఫైర్) పరిధిలో ఉంది. ఇక్కడ భూఫలకాల కదలికల కారణంగా ప్రకంపనలు సంభవిస్తుంటాయి. కాగా, తాజా భూకంపంతో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని స్థానిక అధికారులు సూచించారు.

నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేయండి

పుట్టపర్తి అర్బన్ గ్లోబల్ వార్త :

వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందికి ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను వారంలోపు పూర్తి చేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ ఫైరోజ్ బేగం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక డీఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 14 ఏళ్లు పూర్తి చేసుకున్న బాలికలకు హెచ్‌పీవీ టీకాలను వంద శాతం అందజేయాలన్నారు. సార్వజనని టీకాల కార్యక్రమం పూర్తి చేయాలని చెప్పారు. గర్భిణుల వివరాల నమోదు నుంచి సుఖ ప్రసవం, అనంతరం అందించే అన్ని సేవలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించి గళ్ల పరీక్షలకు పంపాలని, వ్యాధి నిర్ధారణ అయితే చికిత్స అందించాలన్నారు. అలానే ఎన్‌సీడీ, సీడీ సర్వేను పూర్తి చేసి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు చికిత్స అందజేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అనుపమ జేమ్స్, డాక్టర్ సునీల్, డాక్టర్ కిరణ్, డిప్యూటీ డెమో బాలసుబ్రమణ్యం, కళాధర్, వీరమ్మ, నాగరాజు పాల్గొన్నారు.




ఈవీఎంల భద్రతపై నిఘా ఉంచాలి

గ్లోబల్ వార్త ధర్మవరం అర్బన్

ఈవీఎంల భద్రతపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని మార్కెట్ యార్డులోనున్న ఈవీఎం గోడౌన్లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్లలో ఈవీఎం యంత్రాలు, వీవీ ప్యాట్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. లాగ్ బుక్‌లు, సెక్యూరిటీ గార్డుల హాజరును తనిఖీ చేశారు. ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ల వద్ద ఎప్పటికప్పుడు ప్రత్యేక భద్రత ఉండాలని తెలిపారు. గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లపై నిఘా ఉంచాలని అధికారులకు తెలియజేశారు. గోడౌన్ లోపల తేమ చేరకుండా వైరింగ్ పక్కాగా ఉండేలా చూసుకోవాలని, అగ్నిప్రమాదాలకు ఆస్కారం ఏర్పాటు చేయాలని, అలానే ముందు జాగ్రత్తగా అగ్నిమాపక పరికరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్డీఓ రామభూపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, తహసీల్దార్ దేవరాజ్, రెవెన్యూ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

భారత జట్టులోకి కుమార్ కుశాగ్రా.. ఇషాన్ కిషన్ స్థానంలో..



న్యూజిలాండ్‌తో జరగనున్న రెండో టీ20 మ్యాచ్‌కు ముందు టీమిండియాకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. తొలి టీ20 మ్యాచ్‌లో తొడ కండరాల నొప్పి కారణంగా యంగ్ ప్లేయర్ ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. ప్రస్తుతం బీసీసీఐ వెద్య బృందం అతడిని పర్యవేక్షిస్తుందని బోర్డు కార్యదర్శి దేవాజిత్ సైకియా తెలిపారు. మరోవైపు ఇషాన్‌కి ప్రత్యామ్నాయంగా యంగ్ వికెట్ కీపర్ బ్యాటర్ కుమార్ కుశాగ్రా టీమిండియాలోకి ఎంపికయ్యాడు. ప్రస్తుతం క్రైస్ట్‌చర్చ్‌లో ఇండియా 'ఎ' జట్టుతో ఉన్న కుశాగ్రా త్వరలోనే ప్రధాన జట్టుతో కలవనున్నాడు. తొలి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్‌కు గాయం కావడం వల్లే బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయాల్సి వచ్చిందని భారత బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కొటక్ వెల్లడించారు. ఇషాన్ కనీసం ఒక మ్యాచ్‌కు దూరమయ్యే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతం రెండో టీ20కి మాత్ర మే కుశాగ్ర ఎంపికయ్యాడు. తదుపరి మ్యాచు లకు మార్పులు జరుగనున్నాయి. మరో వైపు ఇషాన్ కిషన్ స్థానంలో యువ సంచలనం వైభవ్ సూర్య వంశీ తుది జట్టులోకి అడుగుపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆసియా క్రీడల ఫైనల్ తర్వాత వైభవ్ మళ్లీ అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడే అవకాశం రాలేదు. తాజాగా వెస్టిండీస్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లోనూ బెంచ్‌కే పరిమితమైన ఈ యువ ఆటగాడికి ఇప్పుడు కీలక అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. కిషన్ స్థానాన్ని భర్తీ చేస్తూ జట్టు విజయాల్లో వైభవ్ ఏ విధంగా రాణిస్తాడనేది ఆసక్తికరంగా మారింది.

జయవర్ధనే స్థానంలో కీరన్ పొలార్డ్..

ముంబై ఇండియన్స్ కొత్త హెడ్ కోచ్‌గా బాధ్యతలు..



ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. జట్టు కొత్త ప్రధాన కోచ్‌గా వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్‌ను నియమించింది. ఇప్పటివరకు జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరించిన పొలార్డ్‌కు ప్రధాన కోచ్ బాధ్యతలు అప్పగించింది. ఇటీవల మహేల జయవర్ధనే హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకోవడంతో ముంబై ఇండియన్స్ ఈ నిర్ణయం తీసుకుంది. ముంబై ఇండియన్స్‌తో పొలార్డ్ కు సుదీర్ఘ అనుబంధం ఉంది. ఆటగాడిగా ఆ జట్టు తరఫున ఎన్నో విజయాల్లో పొలార్డ్ కీలక పాత్ర పోషించాడు. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. తాజాగా ప్రధాన కోచ్‌గా పదోన్నతి పొందాడు. ముంబై ఇండియన్స్ జట్టు సంస్కృతి, ఆటగాళ్ల సామర్థ్యాలు, ఐపీఎల్ పోటీ తీరుపై పొలార్డ్‌కు మంచి అవగాహన ఉంది. ఆటగాడిగా, బ్యాటింగ్ కోచ్‌గా సంపాదించిన అనుభవం కొత్త బాధ్యతల్లో ఉప యోగపడుతుందని జట్టు యాజమాన్యం భావిస్తోంది. ముంబై ఇండియన్స్ ప్రధాన కోచ్‌గా మహేల జయవర్ధనే తన బాధ్యతల నుంచి అక్టోబర్ 17న తప్పుకున్నాడు . దీంతో 2027 సీజన్‌కు ముందు జట్టు కొత్త కోచ్‌ను నియమించాల్సి వచ్చింది. జయవర్ధనే గతంలో 2017 నుంచి 2022 వరకు ముంబై ఇండియన్స్‌కు ప్రధాన కోచ్‌గా వ్యవహరించాడు. జయవర్ధనే ఆధ్వర్యంలో ముంబై జట్టు 2017, 2019, 2020 సీజన్లలో ఐపీఎల్ టైటిళ్లు సాధించింది. 2024లో తిరిగి ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముంబై 2025లో క్వాలిఫయర్-2 వరకు చేరింది. అయితే, 2026 సీజన్‌లో జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది.

చరిత్ర సృష్టించిన భారత సంతతి బాలిక శివానందన్!



చెస్‌లో భారత సంతతి బ్రిటన్ బాలిక బోధన శివానందన్ (11) చరిత్ర సృష్టించింది. ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను దక్కించుకున్న అతి పిన్న వయస్కురాలైన అమ్మాయిగా శివానందన్ రికార్డు సృష్టిం చింది. కేవలం 11 ఏళ్ల 7 నెలల16 రోజుల వయసులోనే ఈ ఘనతను సాధించింది. గతంలో ఈ రికార్డు చెస్ దిగ్గజం జుడిత్ పోల్గర్ పేరిట ఉండేది. 1988లో జుడిత్ పోల్గర్ ఈ అరుదైన ఘనత సాధించగా... దాదాపు 60 ఏళ్ల తర్వాత తాజాగా బోధన బద్దలు కొట్టింది. నెల క్రితం అతి పిన్న వయసులో ఉమెన్ గ్రాండ్‌మాస్టర్ ఘనతను సాధించిన బోధన.. తాజాగా ఐఎం సాధించడం ద్వారా మరో మైలురాయిని అందుకుంది. మొత్తం చెస్ చరిత్రలో (మహిళలు, పురుషులు కలిపి) ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్ సాధించిన అతి పిన్న వయస్కురాలిగా ఈ భారతీయ-బ్రిటన్ అమ్మాయి ఏడో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో బోధన.. భారత స్టార్ ప్లేయర్ గుకేశ్ (9వ స్థానం) రికార్డును కూడా వెనక్కి నెట్టింది. లండన్‌లోని హారోలో పెరిగిన బోధన.. పాఠశాల విద్యతో పాటు చెస్‌ను సమన్వయం చేసు కుంటూ ఈ అద్భుత విజ యాన్ని సాధించడం విశేషం. బోధన తల్లిదండ్రులు తమిళనాడులోని తిరుచ్చి జిల్లాకు చెందిన వారు. ఉపాధి నిమిత్తం 2007లో యూకేకి వలస వెళ్లగా.. లండన్‌లో జన్మించిన బోధన ఐదేళ్ల వయసులోనే చెస్ బోర్డుతో పరిచయం ఏర్పరచుకుంది. ఆ తర్వాత క్రమంగా ఆటపై మక్కువ పెంచుకుని అంచెలంచెలుగా ఎదిగింది. తన అతితక్కువ కెరీర్‌లో ఉమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్, ఉమెన్ ఫైడ్ మాస్టర్ (డబ్ల్యూఎఫ్ఎం) వంటి రికార్డులతో పాటు, గ్రాండ్ మాస్టర్‌ను ఓడించిన అతి పిన్న వయస్కు రాలి గానూ గుర్తింపు తెచ్చుకుంది. రాబోయే రోజుల్లో తాను గ్రాండ్ మాస్టర్ టైటిల్ కూడా సాధిస్తానని బోధన ధీమా వ్యక్తం చేసింది. ఈ చిన్నారి విజయాలపై క్రీడా ప్రముఖులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

టీమిండియా టాపార్డర్ బ్యాటర్ సబ్బినేని మేఘన క్రికెట్‌కు గుడ్‌బై

గ్లోబల్ వార్త - హైదరాబాద్:



టీమిండియా టాపార్డర్ బ్యాటర్ సబ్బినేని మేఘన ఆటకు గుడ్‌బై చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాకు చెందిన 30 ఏళ్ల మేఘన పదేళ్ల క్రితం వెస్టిండీస్‌తో టీ20ల ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేసింది. మూడు వన్డేలు, 17 టీ20ల్లో భారత్‌కు ప్రాతినిథ్యం వహించింది. చివరిగా 2022లో టీమిండియాకు ఆడిన మేఘన.. డబ్ల్యూపీఎల్‌లో గుజరాత్, బెంగళూరు జట్లకు ఆడింది.

PRINTED, PUBLISHED AND OWNED DONDLAVAGU BHAVYA, PRINTED AT LAKSHMI OFFSET PRINTERS, CHUTTUGUNTA, VIJAYAWADA AND PUBLISHED FROM VIJAYAWADA
D.NO. 28-2-22, II FLOOR, SHAIK MOHIDDEEN STREET, ARUNDELPET, VIJAYAWADA-520002. EDITOR DONDLAVAGU BHAVYA. PH . 08562-461571 APTEL/2025/16480